

ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సబితారెడ్డి

బీఆర్‌ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు

- కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు/సరూర్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు శక్తివంచన లేకుండా పనిచేయాలని పార్టీ కార్యకర్తలు, నాయకులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి కోరారు. తాను పార్టీ మారుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అయితే బీఆర్‌ఎస్‌ను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గురువారం కందుకూరు మండలం కొత్తూరు గేటు వద్ద గల ఓ ఫాంహౌస్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, పేద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పథకాలు ఎప్పటినుంచి అమలు చేస్తారని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యుత్తు, తాగునీరు సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కందుకూరు మండలానికి మంజూరు చేసిన మెడికల్ కళాశాలను ఇక్కడి నుంచి తరలించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇటు మీర్‌పేట్ కార్పొరేషన్ ముఖ్య నేతలు, కార్యకర్తలతోనూ సమావేశమై సబిత మాట్లాడారు. ఈనెల 13న చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభ నుంచే పార్టీ అధినేత సీఎం కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తారని తెలిపారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని.. సభకు నేతలు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న తీగల కృష్ణారెడ్డి

రంజిత్‌రెడ్డి గెలుపును ఛాలెంజ్‌గా తీసుకోవాలి

సరూర్‌నగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపును పార్టీ నాయకులు, కార్యకర్తలు ఛాలెంజ్‌గా తీసుకుని పట్టుదలతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మీర్‌పేట్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో తీగల మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే పేదలకు సరైన న్యాయం జరుగుతున్నదని అన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో చోటుచేసుకున్న కుంభకోణాలను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసేలా కృషిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు బంగారు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు జిల్లెల నరేందర్‌రెడ్డి, చల్లా బాల్‌రెడ్డి, పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, సిద్దాల దశరథ, బాలప్ప, బొబ్బిలి కిరణ్‌గౌడ్, రవినాయక్, రవీంద్రాచారి, కోట్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో సీతమ్మ చింతాకు పతకాలకు పూజలు

సైదాబాద్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం అనంతరం వస్తున్న మొదటి శ్రీరామనవమి వేడుకల్లో రాష్ట్రీయ వానరసేన ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నాలుగు పురాతన ఆలయాలలో జరిగే రాములోరి కల్యాణంలో సీతమ్మకు చింతాకు పతక సేవ చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు సీతమ్మకు చింతాకు పతకాలకు(హారాలు) అయోధ్యలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు గురువారం సైదాబాద్ వినయ్‌నగర్‌లోని విజయ వినాయక ఆలయం నుంచి వానరసేన అధ్యక్షుడు నామ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు తరలివెళ్లారు. ఈ చింతాకు పతకములను శ్రీరామనవమి రోజు చేవేళ్ల, వికారాబాద్, తాండూరు. మహేశ్వరంలోని ప్రాచీన సీతారామ ఆలయాలలో సమర్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సేన ప్రతినిధులు ఎడ్ల కేశవరెడ్డి, చిలుకూరి మాధవరెడ్డి, శంకరాచారి, శ్రీనివాస్‌గుప్తా, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



సినీ, రంగస్థల నటుల గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ చంద్రకుమార్

ప్రముఖుల చరిత్రను పుస్తక రూపంలో తేవడం అభినందనీయం : జస్టిస్ చంద్రకుమార్

చంపాపేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఎన్నో వ్యయ ప్రయాసలతో ప్రముఖుల సంగ్రహ చరిత్రను పుస్తక రూపంలో తేవడం అభినందనీయం అని ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని సాగర్‌రోడ్‌లోని మేజర్ పద్మపాణి ఆచార్య కమ్యూనిటీహాల్‌లో గురువారం ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి సంస్థ స్థాపక అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో కె.సూరిబాబు రచించిన అలనాటి సినీ, రంగస్థల నటులు అనే గ్రంథాన్ని బి.చంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయిత సూరిబాబు దాదాపు రెండు వందల మంది ప్రముఖుల చరిత్రను గ్రంథ రూపంలో తీసుకరావడం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ రంగస్థల నటుడు మల్లాది రాఘవ, ప్రముఖ కవి, దర్శకుడు డా:వడ్డేపల్లి కృష్ణ, సర్వోదయ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రాజు, పలువురు పుస్తకాభిమానులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్ మాల సంఘం ఎన్నిక

హయత్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మాల కుల సంఘం అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన చెవుల దశరథను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఓనమాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్, కడారి శ్రీరాం, ప్రధాన కార్యదర్శిగా తావుల శ్రీనాథ్, కోశాధికారిగా చెవుల నరేందర్, సంయుక్త కార్యదర్శులుగా చక్రపాణి, వంశీ, యాదయ్య, సలహాదారుడిగా జగన్, సభ్యులుగా విష్ణు, బలరాం, నవీన్, కిరణ్, రాంప్రసాద్, వినోద్, సాయికృష్ణ, భాస్కర్, అశోక్, గణేష్, శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వనస్థలిపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉన్నదని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొదటిరోజు గురువారం మన్సూరాబాద్ పెద్ద చెరువులో కార్పొరేటర్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు తొలగించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వేమన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎల్‌బీనగర్ నుంచి కొత్తపేట చౌరస్తా వరకు అంబేడ్కర్ శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు కమాన్ మ్యాన్ ఫోరం ఫర్ జస్టిస్ చైర్మన్ సంఘటి ప్రసాద్ తెలిపారు. గురువారం అంబేడ్కర్ శోభాయాత్ర వాల్‌పోస్టర్‌ను ఫోరం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి కార్యాచరణ, కలిసి వచ్చే ప్రజా సంఘాలు, అంబేడ్కర్ వాదులు, బహుజన వాదులు అందరు కలిసి చేసుకునే పండుగ ఇది అన్నారు. ఈ శోభాయాత్ర ఈనెల 14న సాయంత్రం 6.30నుంచి 10గంటల వరకు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.



రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే బలాల



హయత్‌నగర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి



ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీసీపీ ప్రవీణ్‌కుమార్

ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

జోన్ బృందం: పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ముగియడంతో ముస్లింలు గురువారం ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్ద ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసేందుకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ మధుయాష్కీగౌడ్, బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, బోయిని మహేందర్‌యాదవ్, ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్ తదితరులు ముస్లింలకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. సైదాబాద్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే అహ్మద్ బలాల పాల్గొన్నారు. హయత్‌నగర్‌లోని చారిత్రక హయత్‌బక్షీ మసీదులో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్‌రెడ్డిలు ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.



ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ మధుయాష్కీగౌడ్, బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు



సరూర్‌నగర్ ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఆర్‌ఎన్‌ఆర్ కాలనీలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీఐ రాష్ట్ర సమితి నాయకుడు యాదిరెడ్డి తదితరులు



ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న దృశ్యం

హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ భరతం పడతాం

- ఆరు నెలల్లో హామీలు అమలు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా..?
- మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

హయత్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఇచ్చిన 66 హామీలను ఆరు నెలల్లో అమలు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం హయత్‌నగర్‌లోని ఎస్వీ కన్వెన్షన్‌లో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అధ్యక్షతన డివిజన్ కాలనీ సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మ శక్యం కాని హామీలను ఇచ్చి కాంగ్రెప్ అధికారంలోకి వచ్చిందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఒక్క రోజైన నియోజకవర్గానికి వచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అప్పు తెస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదనే విషయం స్పష్టమైందన్నారు. అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధిక ఎంపీ స్థానాలను గెలవడానికి ప్రయత్నిస్తుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్‌ఎస్‌కు ఓటు ఎందుకు వేయాలన్నారు. విచ్చలవిడిగా బీఆర్‌ఎస్ నాయకులు డబ్బులు సంపాదించుకుని పారిపోయారని ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణం తప్ప కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు జరగలేదని పేర్కొన్నారు. మల్కాజిగిరిలోని 38 లక్షల మంది ఓటర్లు తెలివి గల వారని, ఎవరిని ఎన్నుకోవాలో వారికి బాగా తెలుసునని పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకు, హైదరాబాద్ నుంచి భద్రాచలం వరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తనకు ప్రజలు అవకాశం ఇస్తారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పు భాషా, జిల్లా అర్బన్, రూరల్ బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, నరసింహారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్‌రెడ్డి, ఎల్‌బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, నక్క వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

భారీ మెజార్టీతో గెలిపించాలి

చంపాపేట: మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుగుర్తుకు ఓట్లేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఓటర్లను కోరారు. హస్తినాపురం డివిజన్ సాగర్‌రోడ్‌లోని టీఎస్‌ఆర్ సులక్షణ గేటెడ్ కమ్యూనిటీలో గురువారం రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కంప్యూటర్ యుగంలో 5దశాబ్దాలుగా పాలించిన ఎంతో మంది ప్రధానులు చేయలేని అభివృద్ధిని దశాబ్ద కాలంలో చేసి చూపించిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకి దక్కిందన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నరేష్‌యాదవ్, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు అమరేందర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, మాధవ రెడ్డి, చిలుకూరి రాజేందర్, రాజవర్ధన్, మల్లేష్‌యాదవ్, బండారు శైలజ, శిరీష పాల్గొన్నారు.

రాజకీయాల్లో కమిట్‌మెంట్ ఉండాలి

వనస్థలిపురం: ప్రజలకు ఏమి కావాలో గుర్తించి వాటిని అమలు చేసే నాయకుడే ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని రాజీవ్‌గాంధీ పార్కులో బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మార్నింగ్ వాకర్స్‌తో సమావేశానికి ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడిని వ్యక్తిననీ, నిండు మనస్సుతో నన్ను ఆశీర్వదించాలని కోరారు. రాజకీయాల్లో కమిట్మెంట్, క్రెడిబులిటి తప్పని సరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవకిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.



కిషన్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న కమిటీ సభ్యులు

కిషన్‌రెడ్డికి ఆహ్వానం

సైదాబాద్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): చావునీ ఉప్పరిగూడ రామాలయంలో ఈనెల 17న నిర్వహించనున్న సీతారాముల మహోత్సవంలో పాల్గొనాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు గురువారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. కల్యాణోత్సవాలు ఏప్రిల్ 21 వరకు జరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో సభ్యులు నిరంజన్‌యాదవ్, రాజుయాదవ్, ధన్‌రాజ్‌యాదవ్, అజయ్, మహేష్ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆసుపత్రి సిబ్బంది

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దిల్‌సుఖ్‌నగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): సాయి భక్తుల కోసం సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దిల్‌సుఖ్‌నగర్ షిరిడీ సాయి సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ గుండా మల్లయ్య సూచించారు. షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి సౌజన్యంతో గురువారం సంస్థాన్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఇకో తదితర పరీక్షలను ఉచితంగా చేశారు. సుమారు 200 మంది పరీక్షలు చేయించుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థాన్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు బీవీ శ్యాంకుమార్, సహకార్యదర్శి ఎం.శ్యామలరావు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చాదర్‌ఘాట్ : సైన్స్ యూనివర్స్ ఆధ్యాత్మిక విభాగం ధ్యాన మనో ప్రస్థానం, ఆధ్యాత్మిక విశ్వగురువు వైజ్ఞానిక రుషి గురు విశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులతో గురువారం చైతన్యపురిలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎల్‌బీనగర్ ట్రాఫిక్ సీఐ నాగరాజుగౌడ్, చైతన్యపురి క్రైం ఇన్‌స్పెక్టర్ గురుస్వామి ప్రారంభించారు. వేసవిలో ప్రజ ల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెంకటస్వామి, నర్సింహారెడ్డి, శ్రీకృష్ణ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు, మంచినీటి కష్టాలు తెచ్చింది

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

కొత్తపేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారం చేపట్టి కరెంటు కష్టాలు, మంచినీటి కష్టాలు తెచ్చిందని, మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయమని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఉదయం బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తాతో కలిసి కొత్తపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజన్ల బీఆర్‌ఎస్ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ ఎన్నికల అనంతరం బీఆర్‌ఎస్‌ను వీడిన వారు మళ్లీ బీఆర్‌ఎస్ వైపు చూసే పరిస్థితి వస్తుందన్నారు. బీఆర్‌ఎస్ బలమైన శక్తిగా ఉందని, కాంగ్రెస్ పాలనలో ఇంట్లో మూలన పడ్డ ఇన్వర్టర్లు, జనరేటర్లకు మరమ్మతులు చేసుకునే దుస్థితి దాపురించిందన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ శ్రేణులు ప్రచార కార్యక్రమాలు ఉధృతం చేసి బీఆర్‌ఎస్‌కు భారీ మెజారిటీ అందించాలని అన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, పక్కన బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

నేను లోకల్: రాగిడి లక్ష్మారెడ్డి

బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తాను లోకల్ అనీ ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉం టున్నానని ప్రజాసేవలో నిరంతరం పలు కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నానని పేర్కొన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు సునీతమ్మ, ఈటల రాజేందర్‌లు నాన్‌లోకల్ అనీ స్పష్టం చేశారు. తొలుత ఆయ న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులతో కలిసి మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, జీ.వీ.సాగర్‌రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, భవానీ ప్రవీణ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

జ్యోతీరావు పూలేకు ఘన నివాళి

జోన్ బృందం : మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలను గురువారం ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పాల్గొని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎల్బీనగర్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహానికి మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సరూర్‌నగర్, ఆర్‌కేపురం డివిజన్లలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పాల్గొని నివాళులు అర్పించారు.



సరూర్‌నగర్‌లో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా

నాగోల్ బండ్లగూడలో కారు యజమానిపై దాడి

- ముగ్గురు వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై కేసు

కొత్తపేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): వాటర్ ప్లాంట్ పైప్ పై నుంచి కారు వెళ్లడంతో కారు యజమానిపై వాటర్ ప్లాంట్ నిర్వాహకులు దాడిచేసి గాయపరిచిన సంఘటన నాగోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్ డివిజన్ బండ్లగూడ ఆనంద్‌నగర్ ప్రాంతంలో నివాసం ఉండే ఢిల్లీ ప్రదీప్‌రెడ్డి ప్రైవేటు ఉద్యోగి. ఆయన బుధవారం తన కారులో నాగోల్ నుంచి ఆనందనగర్‌కు బయలుదేరాడు. బండ్లగూడ వద్ద రోడ్డు పక్కన చర్లపల్లి అశోక్‌గౌడ్ వాటర్‌ప్లాంట్ నిర్వహిస్తూ తాగునీరు విక్రయిస్తున్నాడు. ప్రదీప్‌రెడ్డి కారు వాటర్ ప్లాట్ పైప్‌పై నుంచి వెళ్లింది. దీంతో వాటర్ పైప్ పగలిపోయింది. ఇది గమనించిన చర్లపల్లి అశోక్‌గౌడ్ అతని కుమారులు క్రాంతిగౌడ్, రాముగౌడ్ కలిసి కారును ఆపి ప్రదీప్‌రెడ్డిని బయటకు లాగి దాడి చేశారు. దాడిలో ప్రదీప్‌రెడ్డి గాయపడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు అశోక్‌గౌడ్, క్రాంతిగౌడ్, రాముగౌడ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల సహకారంతో చేవెళ్లలో బీజేపీ జెండా ఎగురవేస్తాం

- చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- చేవెళ్ల, మొయినాబాద్ మండలాల్లో ప్రజాఆశీర్వాదయాత్ర

చేవెళ్ల, ఏప్రిల్ 11 : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గురువారం చేవెళ్ల మండలంలోని పామెన, కందవాడ, పలుగుట్ట గ్రామాలు గ్రామాల్లో పర్యటించారు. అలాగే సాయంత్రం చేవెళ్ల మండలంలోని ఎన్కెపల్లి, ఆలూర్, మీర్జగూడ, బస్తేపూర్, చనువల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను చేవెళ్ల ఎంపీగా గెలిపించిన వెం టనే ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తానని భరో సా ఇచ్చారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందన్నారు. ఆరు గ్యారెంటీలకు పేరు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పిన కేసీఆర్ తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరు నిండుమనస్సుతో ఆశీర్వదించి ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్. రత్నం, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల, మొయినాబాద్ మండలాల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, సీనియర్ నాయకులు దేవుని శర్వలింగం, శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

మొయినాబాద్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి బీజేపీకి పట్టం కట్టాలని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజాఆశీర్వాద యాత్రలో భాగంగా గురువారం మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి, కేతిరెడ్డిప ల్లి, వెంకటాపూర్ పర్యటించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ నా యకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రజలందరు బీజేపీని గెలపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్, రత్నం, రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాశ్, ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షు డు మధుసూదన్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకటేశ్, సుధాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజమల్లేశ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశం కోసం, ధర్మం కోసం బీజేపీని గెలిపించండి : సంగీతారెడ్డి

ఎల్‌బీనగర్ : దేశాభివృద్ధి కోసం, ధర్మాన్ని కాపాడడం కోసం బీజేపీని మరోసారి గెలిపించాలని బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి డాక్టర్ సంగీతారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హోం మైదానంలో వాకర్స్‌ను కలిసి బీజేపీ సారథ్యంలోని నరేంద్రమోదీ చేసిన అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ప్రధాని నరేంద్రమోదీ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. నరేంద్రమోదీని మరోమారు ప్రధానమంత్రిని చేయడం ద్వారా దేశాన్ని విశ్వగురుగా నిలపాలని ఆమె కోరారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ అభివృద్ధి సమగ్రమైన ప్రణాళిక ఉందన్నారు. అనంతరం సరూర్‌నగర్ డివిజన్‌లోని వివిధ కాలనీల ప్రజలతో ఆమె ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్, కోకన్వీనర్ జైన్‌బాబు, కాటంరాజు, ప్రవీణ్‌గౌడ్, కబీర్‌దాస్, సాతెల్లి సాయిరాజ్, రాజేంద్రప్రసాద్, దేవేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి